# ఎలుగుబంట్ల దాడిలో రైతు పరిస్థితి విషమం.

రైల్వేకోడూరు,పెన్ పవర్,ఫిబ్రవరి 12.

పొలం వద్దకు వెళ్లిన రైతుపై ఏలుకబంట్లు దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి,రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం బాలిరెడ్డి పల్లె గ్రామ సమీపంలో గురువారం ఉదయం నాగిళ్ల అమర్నాథ్ రెడ్డి అనే రైతు పొలానికి వెళ్ళగా అతనిపై రెండు ఎలుగు బంట్లు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయని తండ్రి సిద్దారెడ్డి తెలిపారు. గాయపడిన అమర్నాథ్ రెడ్డి అని వెంటనే కోడూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారని తెలిపారు.గత రెండు రోజుల క్రితం కుమార్ అనే యువ రైతుపై రెండు ఎలుగుబంట్లు దాడి చేయగా వాటి నుండి తప్పించుకోవడానికి చెట్టు పైకి ఎక్కినప్పటికీ అతని కాళు పట్టుకొని ఎలుగుబంటి క్రిందికి లాగి గాయపరిచిందని గట్టిగా కేకలు వేయడంతో ఎలుగుబంట్లు అడవిలోకి పారిపోయాయని గ్రామస్తులు తెలిపారు.శేషాచల అటవీ ప్రాంతానికి సమీప గ్రామమైన బాలిరెడ్డిపల్లి గ్రామ పొలాలలో తరచూ అడవి జంతువులు దాడి చేస్తూ రైతులను భయాందోళనలకు గురిచేస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది ఇదే సమయంలో శివరాత్రి ముందు రోజు భక్తులు వై కోట నుంచి గుండాల కొనకు వెళుతున్న సమయంలో ఏనుగుల మంద దాడి చేసి ఐదు మంది మృతికి కారణమయ్యాయని,అది మరువక ముందే ఎలుగుబంటి





దాడులు రైతులను భయాందోళనలకు గురిచేస్తున్నాయని అన్నారు. ఎలుగుబంట్ల దాడులు సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది వెంటనే ప్రాంతానికి వెళ్లి రైతులను అప్రమత్తం చేశారు. రాత్రి వేళల్లో ఒంటరిగా పొలాల్లో వద్దకు వెళ్లకూడదని గుంపులుగా వెళ్లాలని,అడవి జంతువుల నుంచి రక్షణ పొందెందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సూచనలు తెలియజేశారు. అడవి జంతువుల బారి నుండి రైతులను కాపాడేందుకు శాశ్వత పరిష్కారం మార్గం చూపాలని ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు.



## ముచ్చువోలు జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చిరంజీవి 51వ జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి రూరల్ , పెన్ పవర్, ఫిబ్రవరి,12 :

ముచ్చువోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చిరంజీవి 51వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, ప్రగతి స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నారాయణ, కన్వీనర్ చంద్రశేఖర్, కో-కన్వీనర్ రామచంద్రయ్యా పలువురు పాల్గొని శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.జన్మదిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చిరంజీవి విద్యార్థులందరికీ చికెన్‌తో కూడిన భోజనం, స్వీట్లు పంచి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమం పాఠశాల వాతావరణాన్ని ఉత్సాహంగా మార్చి అందరిలో సంతోషాన్ని నింపింది.

# కార్మికుల సమ్మె ఘన విజయం

## - మోడీ ప్రభుత్వానికి హెచ్చరిక

శ్రీకాళహస్తి , పెన్ పవర్ , ఫిబ్రవరి ,12 :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు శ్రీకాళహస్తి పట్టణంలో గురువారం నిర్వహించిన సార్వత్రిక సమ్మె ఘన విజయాన్ని సాధించింది. కార్మిక లోకం అంతా ఒక్కటై ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా గళమెత్తింది. నినాదాలతో పట్టణం మార్మోగిపోయింది.

స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కార్మికుల ఐక్యత స్పష్టంగా కనిపించింది. సమ్మెను జయప్రదం చేయడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గట్టి హెచ్చరికను పంపారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ

కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్కీమ్ వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కనీస వేతనంగా నెలకు రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను




పరిరక్షించాలని, ప్రయివేటీకరణను నిలిపివేయాలని స్పష్టం చేశారు.

కార్మికుల పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రజాధనంతో నిర్మించిన విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వేలు, బ్యాంకులు, ఎల్ఐసీ, రక్షణ రంగం, గనులు, ప్రకృతి వనరులను కార్పొరేట్లకు అప్పగిస్తే సహించబోమని హెచ్చరించారు. ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కూడా కోరారు.

ఈ ర్యాలీలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, ఏఐటీయూసీ నాయకులు కత్తి రవి, ఐఎఫ్టీయూ నాయకులు జాకీర్, భారతి, సీఐటీయూ నాయకులు గంధం మణి, కుమార్, వెంకటేష్, కరీముల్లా, వేణు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ డాక్టర్ అరెస్ట్.

## - మత్తులోకి నెట్టి మహిళ మెడలో గొలుసు అపహరణ.



తిరుపతి,పెన్ పవర్,ఫిబ్రవరి 12.

మహిళకు వైద్యం చేస్తూ మత్తుమందు బిల్లలు సేవింపజేసి మహిళనుండి నగదు నగలు కాజేసిన నకిలీ డాక్టర్ను డాక్టర్ను అలిపిరి పోలీసులు అరెస్టు చేశారు అలిపిరి ఎస్సై శ్రీవాణి వివరాల మేరకు..... నెల్లూరు పట్టణానికి చెందిన ఓ నకిలీ డాక్టర్ స్థానికంగా ఉంటున్న మౌలిక అనే మహిళకు అనారోగ్య బారిన పడటం తో డాక్టర్ వద్దకు చేరుకుంది. వైద్య చికిత్స అందిస్తూ ఆమె వద్ద 1,45,000 వేలు కాజేశాడు మెరుగైన వైద్యం పేరుతో తిరుపతికి తరలిస్తూ మత్తు బిల్లలు ఇచ్చి ఓ హోటల్ కు తరలించాడు. ఆ మరుసటి రోజు స్పృహలోకి వచ్చిన మహిళను తిరిగి నెల్లూరుకి తరలించాడు. అయితే ఆమె నడలోని బంగారు గొలుసు కనపడకపోవడంతో అతడిని ప్రశ్నించ గా తడబడ్డ నకిలీ డాక్టర్ ముఖం చాటేసాడు. మౌలిక డాక్టర్ పై అనుమానంతో అలిపిరి పోలీసులకు ఆశ్రయించి ఆశ్రయించి ఫిర్యాదు చేయడం జరిగిందని దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగా మహిళ నుంచి కాజేసిన 30 గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు, నిందితుడు సాయి కృష్ణ ఐటిఐ చదివి నకిలీ డాక్టర్గా అవతారం ఎత్తి ప్రజలను మోసం చేస్తున్నట్లు గుర్తించారు. గతంలో కూడా నెల్లూరు జిల్లాలో రెండు నేరాలు చేసి జైలు శిక్ష అనుభవించినట్లు విచారణలో తేలిందన్నారు.నేరానికి ఉపయోగించిన షిఫ్ట్ కారుతో పాటు మెడికల్ పరికరాలను స్వాధీనం చేసుకొని అతడిని అరెస్టు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు తెలిపారు.

## మానస థియేటర్ సెంటర్లో బార్ ఎత్తివేయాలి

### -బారు వద్దు అంటూ ఆందోళన కు దిగిన స్థానికులు, మహిళలు

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 12

కావలి పట్టణంలోని మానస థియేటర్ సెంటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన క్వాలిటీ బార్ అండ్ రెస్టారెంట్ ను ఎత్తివేయాలంటూ స్థానికులు, మహిళలు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మహిళలు బార్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు మీడియాతో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా నివాసం ఉంటున్న మా నివాసాల మధ్య ప్రతి నిత్యం కలుగోలమ్మ దేవాలయానికి వెళ్లే దారిలో, పాఠశాలలు ఉన్నచోట మద్యం దుకాణం పెట్టడం ఏంటి అని ప్రశ్నించారు..అమ్మవారకి పసుపు కుంకుమ తీసుకువెళ్ళే దారిలో బారు ఏర్పాటు చేయడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు పిల్లలు తిరిగే ప్రదేశాలలో బారు పెట్టడంతో మద్యం తాగిన వారు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని వారి బాధను తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు, స్థానిక ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చొరవ తీసుకొని అక్కడి నుండి బారును తీసి వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పాల్గొన్నారు



# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

## - ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ

శ్రీకాళహస్తి , పెన్ పవర్, ఫిబ్రవరి,12 :

డా.బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ప్రగతి సంస్థ మరియు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ, మహాశివరాత్రి పర్వదినాన శ్రీకాళహస్తిలో దేవుడి పెళ్లి సందర్భంగా ప్రతి ఏటా సామూహిక వివాహాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. అయితే ఈ సందర్భంగా బాల్య వివాహాలు చోటుచేసుకోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు. ప్రజల నమ్మకాలు, విశ్వాసాల పేరుతో చిన్నారుల బాల్యాన్ని బలి ఇవ్వడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.బాల్య వివాహాలకు పాల్పడినట్లయితే కుటుంబ సభ్యులు, బంధువులు, పూజారులు, క్యాటరింగ్ నిర్వహించే వారితో సహా ప్రతి ఒక్కరూ శిక్షార్హులేనని హెచ్చరించారు. 2009 నుంచి సామూహిక వివాహాల సమయంలో బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రగతి సంస్థ నిరంతరం కృషి చేస్తోందని వివరించారు. శివరాత్రి వేడుకల సందర్భంగా పట్టణం నలుమూలలా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రభుత్వ శాఖలతో కలిసి పర్యవేక్షణ చేపడతామని తెలిపారు.సీడీపీవో శాంతి దుర్గ బాల్య వివాహాల వల్ల కలిగే సామాజిక అనర్థాలు, అంగన్వాడీ సేవలపై




అవగాహన కల్పించారు. మెడికల్ ఆఫీసర్ శివకుమార్ బాల్య వివాహాల కారణంగా ఏర్పడే ఆరోగ్య సమస్యలు, టీనేజ్ గర్భధారణ, మాతాశిశు మరణాలపై వివరించారు.

పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి లత విద్యార్థినులు చిన్న వయసులో ఆకర్షణలకు లోనుకాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. సీఐ నాగార్జున రెడ్డి బాల్య వివాహాల సమాచారం వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు లేదా పోలీసులకు అందించాలని, ఈ విషయంలో ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రగతి సంస్థ సిబ్బంది లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్, జయలక్ష్మి, బోస్, ప్రభాకర్, రాజేశ్వరమ్మ, సుమలత, కోటయ్య, లత, మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు



# వీ పి ఆర్ నేత్ర శిబిరానికి విశేష ఆదర్శం





(పెన్ పవర్ ప్రతినిధి వింజమూరు ఫిబ్రవరి 12) వింజమూరు మండలంలో పేద గ్రామీణ వాసులకు కంటి వెలుగులు ప్రసాదిస్తున్న విపిఆర్ నేత్ర వాహన వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తుంది. మండలంలో జరుగుతున్న వైద్య శిబిరాలలో భాగంగా రాత్రి 9 గంటల సమయంలో కూడా పనిచేస్తున్న విభాగం వారికి మనస్పూర్తి జోహార్ తెలియజేసిన నియోజకవర్గ ప్రజలు చీఫ్ కోఆర్డినేటర్ ఎన్.శంకర్ పర్యవేక్షణలో జరుగుతుంది

# దేవాలయాల ప్రసాదాల్లో కల్తీ నెయ్యి ద్రోహం నేరస్తులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

శ్రీకాళహస్తి , పెన్ పవర్ , ఫిబ్రవరి ,12 : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాలు మరియు ధార్మిక సంస్థలకు రసాయనాలతో కూడిన కల్తీ నెయ్యిని సరఫరా చేసి మహాపచారానికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా వివిధ దేవాలయాలలో ప్రసాదాల తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించడం కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్యగా వారు అభివర్ణించారు. పవిత్రంగా భావించే లడ్డూ తదితర ప్రసాదాలను కల్తీ చేయడం క్షమార్హం కాని నేరమని, ఇది ఆధ్యాత్మిక ద్రోహంతో సమానమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

సిట్ విచారణ నివేదిక ప్రకారం తిరుమలతో పాటు శ్రీకాళహస్తి, కాణిపాకం, ద్వారకా తిరుమల దేవాలయాలకు కూడా వైష్ణవి డెయిరీ ద్వారా కల్తీ నెయ్యి సరఫరా అయినట్లు బహిర్గతమవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. 2022 నుంచి 2024 మధ్యకాలంలో శ్రీకాళహస్తి ఆలయానికి వైష్ణవి బ్రాండ్ నెయ్యిని సరఫరా చేసిన సుమిత్ర ట్రేడర్స్, వినాయక ఏజెన్సీస్ పాత్రపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



కల్తీ వ్యవహారాన్ని భక్తులు, ఆలయ సిబ్బంది పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించినా అప్పటి పాలకులు దాన్ని అణిచివేశారని ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారానికి సహకరించిన అప్పటి ధర్మకర్తల మండలి సభ్యులు, కార్యనిర్వాహక అధికారులపై కూడా కేసులు నమోదు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తిరుమల లడ్డూ కల్తీ కేసులో సుప్రీంకోర్టు నియమించిన సిట్ విచారణలో ఆర్థిక లావాదేవీలు వెలుగులోకి రావడంతో ఈడీ రంగంలోకి దిగిందని, దీని ద్వారా కల్తీ నెయ్యి ముఠాకు సంబంధించిన అసలు సూత్రధారులు త్వరలో బయటపడతారని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. ఉమేష్ రావు, పీఏసీఎస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, మండల నాయకులు చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం, గంగనపల్లి రమేష్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# లోబావి భరద్వాజ తీర్థంలో చాపలు మృతిడ వ్యాపిస్తున్న దుర్గంధం వెంటనే చర్యలు తీసుకోవాలని భక్తుల విజ్ఞప్తి





శ్రీకాళహస్తి పెన్ పవర్, ఫిబ్రవరి,12 : శ్రీకాళహస్తిలోని లోబావి భరద్వాజ తీర్థంలో పెద్ద సంఖ్యలో చాపలు మృతిచెందడంతో తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోంది. ఈ పరిస్థితి వల్ల భక్తులు, స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పవిత్ర తీర్థ ప్రాంతంలో ఇలా అపరిశుభ్రత నెలకొనడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది.

ఈ ఘటనపై దేవస్థానం అధికారులు వెంటనే స్పందించి మృతిచెందిన చాపలను తొలగించి, నీటిని శుద్ధి చేయడంతో పాటు పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నారు

# ప్రాణాలకు ఉరితాడుగా మారుతున్న లేబర్ చట్టాలను రద్దు చేయాలి

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 12, ప్రాణాలకు ఉరితాడుగా మారుతున్న లేబర్ చట్టాలను రద్దు చేయాలని సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు పట్టణంలో గురువారం ని ఐ టి య ు , ఏ య ు టి ని , ఐ ఎ ఫ్టి య ు , ఏ వీ రైతుసంఘం,ఏపీ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సమావేశానికి సిఐటియు మండల కార్యదర్శి సావిత్రి, ఏయుటిసి శాంతి, ఐఎఫ్టియు వెంకటరత్న అధ్యక్షత వహించారు. పట్టణంలో కార్మికులు భారీగా ప్రదర్శన చేస్తూ బస్టాండు వద్ద మానవహారం నిర్వహించారు.ఈ సమ్మెలో భాగంగా ర్యాలీలో సంఘాల నాయకులు,సిఐటియు జిల్లాప్రధాన కార్యదర్శి గిరిధర్ గుప్తా, అంగన్వాడీ రాష్ట్ర నాయకులు విఆర్ జ్యోతి,జిల్లా కార్యదర్శి ఓబుల్ రాజు,రైతు సంఘం నాయకులు ఉమాపతి నాయుడు ,యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రమణ, కెవిపిఎస్వి జిల్లా కార్యదర్శి ఈశ్వర, విఓఏ నాగరాజా, వి.కోట మండల కార్యదర్శి అనిత శ్యామల గ్రామ పంచాయతీ నాయకులు గోవిందా, ప్రజానాటక మండలి కార్యదర్శి ప్రతాప్, ఏఏయుటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి శాంతి,ఎల్ఐసి మునిరాజులు,కుమార స్వామి,బిల్డింగ్ కార్మికులు సుధాకర్, లక్ష్మయ్య,ఆశావర్కర్ సావిత్రి కుమారి,ఆర్టీసీ యూనియన్ భాష, నిరంజన్ పాల్గొన్నారు. హైదరాబాద్ శకుంతల, జానకి,సిపిఎం రాజా, జయంతి,ధనమ్మ, హారతి తదితరులు పాల్గొన్నారు




# దళితులకు భూములను వెంటనే అందించాలి

**అగ్రవర్ణాలకు ప్రభుత్వం అండగా ఉండడం సిగ్గుచేటు**

**రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అశోక్ బాబు**

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 12 జలదంకి మండలం గట్టుపల్లి గ్రామంలో 2009లో దళితులకు అందించిన పట్టా భూములకు హద్దులు చూపి ఆ భూములను వెంటనే వారికి అందించాలని దళిత రైట్స్, రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తుళ్ళిబెల్లి అశోక్ బాబు డిమాండ్ చేశారు. గురువారం పట్టాలు అందించిన లబ్ధిదారులు వారి భూములు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అశోక్ బాబు మాట్లాడుతూ దళితుల భూములను ఆక్రమించిన అగ్ర వర్ణాలకు ప్రభుత్వం అండగా ఉండడం సిగ్గు చెటు అన్నారు. గట్టుపల్లి లో 145 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 1.50 సెంట్లు చొప్పున దళితులకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసింది అన్నారు. ప్రస్తుతం ఆ భూములను దళితులకు అందువకుండా అధికారులు, అగ్రవర్ణాల ఆక్రమణదారులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఆక్రమించినటువంటి దళితుల భూముల్ని తిరిగి ఇవ్వకపోతే తీవ్రమైన ఉద్యమం చేస్తామని, అన్నారు. అధికారులు కూడా ఆర్డిఓ గారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బాధితులైన దళితులను మాట్లాడనికుండా, ఆక్రమించినటువంటి అగ్రవర్ణాల్ని మీరు అడంగల్ లో ఎక్కించుకోండి, లోన్లు వస్తాయి అని పక్షపాత వైఖరితో మాట్లాడటం సిగ్గుసేటు అన్నారు. ,పట్టదారులైన దళితులకు భూములు అప్పగించకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని తుల్లిబిల్లి అశోక్ బాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు దాసరి రవికుమార్,,గ్రామ నాయకులు ముసలి వెంకట రమణయ్యా, కాకాని జనార్దన్,,వట్టికల మాల్యాద్రి , మొద్దు మల్లికార్జున,దానం భద్రయ్య,దాసరి అభిషేక్, మహిళలు పెద్దలు పాల్గొని అగ్రమించిన భూములు స్వాధీనం చెయ్యాలి అని డిమాండ్ చేశారు .






# బి.జె.పి ఓ.బి.సి మోర్చా రాష్ట్ర నేత గంజం.పెంచల ప్రసాద్ కు ఆత్మీయ సన్మాన

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 12.

ఈరోజు ఉదయం 11 గంటలకు బుచ్చిరెడ్డిపాళెం మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రూరల్ మండల అధ్యక్షుడు సిద్ధన.మనోహర్ రెడ్డి మరియు భాజపా నాయకుల ఆధ్వర్యంలో బి.జె.పి ఓ.బి.సి మోర్చా తిరుపతి జిల్లా ఇన్చార్జిగా నియమించబడిన గంజం.పెంచల ప్రసాద్ ను సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన రెండు దశాబ్దాలకు పైబడి మండలంలో పార్టీకి చేసిన సేవలను కొనియాడారు.

అనంతరం పెంచల ప్రసాద్ మాట్లాడుతూ రెండు దశాబ్దాల నుండి ఈ మండలంలో గ్రామ గ్రామాన ఉన్నటువంటి భా.జ.పా నాయకులు కార్యకర్తలు సహాయ సహకారాలతోనే నేను ఈరోజు ఓబిసి మోర్చా రాష్ట్ర పదాధికారిగా నియామకం అవ్వడం జరిగిందని అన్నారు.ఈరోజు ప్రపంచంలో ఎక్కడా లేని అంత యువత భారతదేశంలో ఉండటం మన అదృష్టమని భారత దేశ ప్రధాని మాన్యశ్రీ నరేంద్ర మోడీ గారు సారథ్యంలో యువత అందరూ సంఘటితమై దేశ సాంస్కృతిక పూర్వ వైభవాన్ని తీసుకురావడంలో సమిధలుగా మారాలని ఆకాంక్షించారు.అదేవిధంగా తనకు ఈరోజు ఈ బాధ్యత ఇవ్వడంలో సహకరించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ గారికి, బి.జె.పి సంఘటన మంత్రి నూకల.మధుకర్ గారికి,ఓ.బి.సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల.గోపి శ్రీనివాస్ గారికి,భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి.వంశీధర్ రెడ్డి గారికి,జాతీయ,రాష్ట్ర, జిల్లా,మండల నేతలకు హృదయపూర్వక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

ఈ కార్యక్రమంలో బి.జె.పి పూర్వ మండల అధ్యక్షులు గండి.రఘురామయ్య,బుచ్చి 16 వ వార్డు కౌన్సిలర్ బిట్రగుంట.ప్రమీలమ్మ,రేబాల నీటి సంఘం అధ్యక్షులు నెల్లూరు.రమణారెడ్డి,మండల ప్రధానకార్యదర్శులు పెజ్జాయి.కృష్ణారెడ్డి,అల్లం.మస్తానయ్య,మండల ఉపాధ్యక్షులు మోడెం.నిరంజన్ రెడ్డి,పైడాల.వెంకటేశ్వర్ రెడ్డి, మైనార్టీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు షేక్.ఖాదర్ భాషా,ఉపాధ్యక్షుడు షేక్.ఖాసిం,జిల్లా ఓ.బి.సి మోర్చా నాయకులు మహిమలూరు.సతీష్,ఓ.బి.సి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు గెండి.పెంచలయ్య, బి.జె.పి సీనియర్ నాయకులు మాటేటి.రత్న ప్రసాద్,నీలం.వెంకటేశ్వర్లు,పర్వతరెడ్డి.తిరుపాలురెడ్డి,గునుపాటి.వెంక టేశ్వర రెడ్డి, కోనేరు.శ్రీనివాసులు,శంఖవరం.ప్రసాద్,ప్రభాకర్,వవ్వేటి.శేఖర్,గంజ ం.సునీల్, మర్రిపూడి.హజరత్,నక్కా.అటిల్ కుమార్,నక్కా.కిషోర్ కుమార్,నెల్లూరు.దయాకర్,గోపి,బక్కా.రమణయ్య,బక్కా.విజయ్ మరియు భా.జ.పా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



